మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 10.3.2025 | కరీంనగర్ KARIMANGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 254 | వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సోమవారం, సూర్యోదయం: 6-28, సూర్యాస్తమయం: 6-25. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 7-45 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: పుష్యమి రాత్రి 12-51 వరకు. వర్జ్యం: ఉదయం 8-13 నుంచి ఉదయం 9-53 వరకు. రాహుకాలం: ఉదయం 7-58 నుంచి ఉదయం 9-27 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-50 నుంచి పగలు 1-37 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-12 నుంచి రాత్రి 7-51 వరకు.



## భారత్ తీన్‌మార్

మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ కైవసం

ఫైనల్లో న్యూజిలాండ్‌పై అద్భుత విజయం

రాణించిన రోహిత్, స్పిన్నర్లు › 14

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

## ఒకరి మృతదేహం వెలికితీత

ఎస్ఎల్‌బీసీ టీబీఎం ఆపరేటర్ గుర్‌ప్రీత్‌సింగ్‌గా గుర్తింపు

మిగతా వారికోసం టన్నెల్‌లో కొనసాగుతున్న రెస్క్యూ

రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్

25 లక్షల పరిహారంతో సరిపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం › 10



## సంకీర్తనాచార్య గరిమెళ్ల ఇక లేరు

టీటీడీ ఆస్థాన విద్వాంసుడు బాలకృష్ణ ప్రసాద్ మృతి

వెయ్యికి పైగా అన్నమయ్య కీర్తనలకు స్వరకల్పన › 2

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹ 62

| | |
|---|---|
| ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 63 | డ్రెస్సడ్ స్కిన్‌తో కిలో 123 |
| రిటైల్ లైవ్ బర్డ్ కిలో 85 | స్కిన్‌లెస్ కిలో 140 |

Conditions Apply.

• కాంగ్రెస్ ఎమ్మెల్యే నిలదీత



ఆదివారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు నిరసన సెగ తగిలింది. సాగునీరందక పంటలు ఎండుతున్నా పట్టించుకోవడంలేదని రైతులు నిలదీశారు. రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతుభరోసా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గర్శకుర్తిని మండల కేంద్రం చేస్తానంటూ గతంలో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

# దేవా.. నీళ్లు రావా?

## దేవాదుల ఆయకట్టులో ఎండుతున్న పంటలు



**ప్రాజెక్టు పంపింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం**

- నిర్వహణ సంస్థకు బిల్లుల పెండింగ్
- గైర్హాజర్ రూపంలో కార్మికుల నిరసన
- వారం రోజులుగా ఆగిన నీటి పంపింగ్
- ఆయకట్టుపై అధికారుల కాకి లెక్కలు
- మూసుకుపోయిన పిల్ల కాలువలు
- సాగునీరు రాక ఎండుతున్న పంటలు

సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆయకట్టు అంతటికీ దేవాదుల నీళ్లు పారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిస్థితి మారింది. కాలువల్లో తుప్పలు మొలిచాయి. యాసంగిపై సరైన ప్రణాళిక లేకపోవడం, నిర్వహణ సంస్థకు బిల్లులు కూడా ఇవ్వకపోవడంతో వారంపాటు నీటి పంపింగ్ జరగలేదు. ఫలితంగా సాగు నీరందక పంటలు ఎండుతున్నాయి. › 2


### ముఖ్యమంత్రిపై కాంగ్రెస్ హైకమాండ్!!

# రేవంత్ ఖేల్ ఖతం!

**ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలు**

- చెల్లుబాటు కాని సీఎం మాట.. రంగంలోకి అధిష్ఠానం
- శాసనమండలి అభ్యర్థుల ఎంపికలో తమదైన ముద్ర
- వేం నరేందర్ కోసం రేవంత్ విశ్వప్రయత్నం.. విఫలం
- ఢిల్లీకి రావొద్దని చెప్పి మరీ పార్టీ హైకమాండ్ నిర్ణయం
- 15 నెలలుగా సీఎంను కలవని విజయశాంతికి టికెట్
- అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్ అభ్యర్థిత్వాలు ఖరారు

ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో రేవంత్ మనిషి ఒక్కరూ లేరు!!



*కాంగ్రెస్‌లో రేవంత్ ఆట ముగిసినట్టేనా? ఇటీవలి పరిణామాలకు తోడు, తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనతో ఇదే విషయం సుస్పష్టమవుతున్నది. ఆయన తన సహచరుడు వేం నరేందర్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించకపోగా.. ప్రకటించిన ముగ్గురు అభ్యర్థుల్లో రేవంత్‌రెడ్డి మనిషి ఒక్కరూ లేకపోవడం గమనార్హం.*

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో తన అనుచరుల కోసం తాపత్రయపడిన రేవంత్‌ను కాంగ్రెస్ హైకమాండ్ దగ్గరికి కూడా రానివ్వలేదని స్పష్టమవుతున్నది. తన సన్నిహితుడికైనా టికెట్ ఇవ్వాలని ఆయన చేసిన వేడుకోలును అధిష్ఠానం లైట్ తీసుకున్నట్టు తేలిపోయింది. తన ఆత్మగా ముద్రపడిన వేం నరేందర్‌రెడ్డికి టికెట్ కోసం రేవంత్ చేసిన విశ్వప్రయత్నాలు విఫలమయ్యాయి. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి › 11వ పేజీలో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ టికెట్ దాసోజుకే

**శాసనసభ్యుల కోటాలో శ్రవణ్ ఎన్నిక లాంఛనమే!**

**కొత్తవారికి అవకాశం ఇవ్వాలనుకున్న గులాబీ పార్టీ**

**ఉద్యమ నేపథ్యం, తెలంగాణ విధేయతకు పట్టం**

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ పేరును పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆయన ఆదేశించారు. కాగా, కేసీఆర్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం దాసోజు శ్రవణ్ › 10వ పేజీలో

